మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 283
పేజీలు : 4

మంగళవారం-12 మే, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయి

## విద్యా వారోత్సవాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం

**టి మీడియా, మే 11, హైదరాబాద్ బ్యూరో:**
విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈ రంగంలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని తెలపారు. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని, అప్పటి నుంచి దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించామని, ఉత్తమ విద్యా ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని వెల్లడించారు. హైదరాబాద్?లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యా వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

**తెలంగాణను నీతిఆయోగ్ అభినందించింది**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేసిందన్న సీఎం 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి, నియామకపత్రాలు



అందించామని తెలిపారు. 20 ఏళ్లపాటు ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు ఉండలేదని ఆరోపించారు. వివాదాలకు తావులేకుండా 36 వేల మంది టీచర్లను బదిలీ చేశామని అన్నారు. 4 అంశాల్లో తెలంగాణను నీతిఆయోగ్ అభినందించిందని గుర్తు చేశారు. 27 వేల పాఠశాలల్లో 19 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్నారని. రాష్ట్రంలో విద్యార్థులు, టీచర్ నిష్పత్తి 17:1 గా ఉందని అన్నారు.

**పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయి**
ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలని సీఎం తెలిపారు. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలని కోరారు. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని టీచర్లను పంపిస్తున్నామని, ఇప్పటికే కొంతమంది టీచర్లు ఫిన్లాండ్‌లో అధ్యయనం చేసి వచ్చారని పేర్కొన్నారు. విద్యతో పాటు పిల్లలను సాంకేతిక నైపుణ్యాలు, క్రీడల్లో తీర్చిదిద్దాలని, విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని వెల్లడించారు. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నామని, టెన్ ప్లస్ టూ విధానం లేకపోవటం వల్ల పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బలవర్ధకమైన పోషకాహారం పెట్టాలని నిర్ణయించామని, మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించామని, బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కొన్ని స్కూళ్లల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని రేవంత్ రెడ్డి తెలిపారు. 16 ఏళ్లుగా హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోతే ఈ ప్రభుత్వం పెంచిందని, 10 ఏళ్ల తర్వాత ఈ ప్రభుత్వమే విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచిందని గుర్తు చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశారని, వేర్వేరు రెసిడెన్షియల్స్ వల్ల కులవివక్ష పెరుగుతుందని తాము గ్రహించామని తెలిపారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఒక్కో సమస్యను క్రమంగా పరిష్కరిస్తామని, ఒక టీచర్ సరిగా పనిచేయకపోతే విద్యార్థి జీవితంతో పాటు సమాజం చెడిపోతుందని పేర్కొన్నారు.

క్యూర్ ప్రాంతంలో పాఠశాలల అభివృద్ధికి కేటాయించిన పలు కార్యక్రమాలకు సీఎం శ్రీకారం చుట్టారు. ఎల్?బి స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్?ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు కేకే, ఎమ్మెల్సీ కోదండరాం, విద్యా కమిషన్ ఛైర్మన్? ఆకునూరి మురళీ, వర్సిటీల వీసీలు హాజరయ్యారు. విద్యా వారోత్సవాల్లో పాల్గొనేందుకు పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు తరలి వచ్చారు.

## తెలంగాణలో రహదారుల విప్లవం..

- హ్యామ్' ప్రాజెక్టులపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష



**టి మీడియా, మే 11, హైదరాబాద్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని రహదారులను అత్యంత నాణ్యతతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం దేశవ్యాప్తంగా ఎన్హెచ్ఏఐ , ఇతర రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేస్తున్న హ్యామ్ మోడల్ వివరాలను మంత్రికి అధికారులు ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల పొడవునా 34 ప్యాకేజీలుగా విభజించి ఈ పనులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమీక్షలో టెండర్ ప్రక్రియ , క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లపై మంత్రి అధికారులను ఆరా తీశారు.జాగ్రత్త.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టుల వ్యయం పెరగడానికి గల కారణాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు , ఇతర ఆర్థిక కారణాల వల్ల రోడ్ల నిర్మాణంలో కీలకమైన బిటుమెన్ (తారు) ధర మెట్రిక్ టన్నుకు గతంలో ఉన్న రూ. 44 వేల నుంచి ఏకంగా రూ. 89 వేలకు పెరిగిందని, అంటే దాదాపు 100 శాతం మేర ధరల పెరుగుదల నమోదైందని వారు పేర్కొన్నారు. దీనికి తోడు జీఎస్టీ అదనపు భారం , ఇతర నిర్వహణ ఖర్చులు కూడా ప్రాజెక్టు వ్యయాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. అయితే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో టెండర్ల ఎక్సెస్ శాతం తక్కువగానే ఉందని అధికారులు గణాంకాలతో సహా వెల్లడించారు. ఉదాహరణకు గుజరాత్‌లో 66 శాతం, మహారాష్ట్రలో 47 శాతం వరకు ఎక్సెస్ నమోదవుతుండగా, మన రాష్ట్రంలో పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు.దేశవ్యాప్తంగా సుమారు రూ. 4--5 లక్షల కోట్లతో 374కు పైగా ఇటువంటి హ్యామ్ ప్రాజెక్టులు సాగుతున్న నేపథ్యంలో, తెలంగాణలో కూడా నాణ్యమైన రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టుల వల్ల రహదారుల నిర్మాణమే కాకుండా సుదీర్ఘ కాలం పాటు వాటి నిర్వహణ బాధ్యత కూడా పక్కాగా ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యామ్ ప్రాజెక్టులకు సంబంధించిన తుది నిర్ణయాలు , ఇతర కీలక అంశాలపై రేపు లేదా ఎల్లుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి స్వయంగా చర్చిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. ముఖ్యమంత్రితో భేటీ అనంతరం ఈ భారీ రహదారి ప్రాజెక్టుల పురోగతిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఖనిజ సంపద విలువ రూ.2.40 లక్షల కోట్లు

- తవ్వకాలపై ప్రభుత్వం దృష్టి
- స్టీల్ ప్లాంట్ల అవసరాలు తీర్చడంపై ప్రభుత్వం దృష్టి

**టి మీడియా, మే 11, అమరావతి బ్యూరో :**
రాష్ట్రంలో మాగ్నటైట్ రకం(లో గ్రేడ్) ఇనుప ఖనిజ నిల్వలు అధికంగా ఉన్నాయి. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఈ రకమైన ఖనిజ నిల్వలుంటే అందులో కర్ణాటక రాష్ట్రం తర్వాత ఆంధ్రప్రదేశ్?లోనే నిల్వలు ఎక్కువగా ఉండటం విశేషం. హై గ్రేడ్ ఇనుప ఖనిజం లభించే హెమటైట్ రకం నిల్వలు ఓ మోస్తరుగా అందుబాటులో ఉన్నాయి. వీటన్నింటి విలువ దాదాపుగా రూ.2.40 లక్షల కోట్లు అని అంచనా.మొత్తం 17 బ్లాకుల్లో ఉన్న ఈ ఖనిజాల అన్వేషణకు తవ్వకాలకు లీజులు, లైసెన్సులు మంజూరుచేసి స్టీల్ ప్లాంట్ల అవసరాలు తీర్చడంపై కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక ఇప్పటికే సిద్ధం చేసింది. 2030 నాటికి పదింటిలో తవ్వకాలు మొదలయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి ఏటా 30 మిలియన్ టన్నుల చొప్పున ఖనిజం తవ్వితీసేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 2035 నాటికి మరో 7 బ్లాకులు అందుబాటులోకి తెచ్చి రాష్ట్రంలో మొత్తంగా ఏటా 113 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం తీయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.ప్రకాశం జిల్లా కొనిజేడులోని 1,307 హెక్టార్లపై ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థకు లీజు ఉంది. ఇందులో 66 మిలియన్ టన్నుల నిల్వలు



ఉన్నాయి. ఇక్కడ జిందాల్ సౌత్‌వెస్ట్ మైన్స్ (జేఎస్‌డబ్ల్యూ)తో కలిసి ఖనిజాన్ని తవ్వి తీసి, శుద్ధిచేసి విక్రయించేలా కొంతకాలం కిందట ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మరోవైపు కర్నూలు జిల్లా వెల్దుర్తిలో ఉన్న 33 హెక్టార్ల లీజును అమోద ఐరన్ సంస్థ గతంలో దక్కించుకుంది. ఇక్కడ ఒక మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయి. అయితే అనుమతులు తీసుకొని, తవ్వకాలు చేపట్టాల్సి ఉంది.

**800 మిలియన్ టన్నుల నిల్వలు**
ప్రకాశం జిల్లాలోని లక్ష్మక్కపల్లె ఉత్తర బ్లాక్ (1,195), అనంతపురం జిల్లా ఓబుళాపురం సమీపంలోని మించేరి రక్షిత అటవీ ప్రాంతం(1,327 హెక్టార్లు), దక్షిణ బ్లాక్ (1,825), అద్దంకివారిపాలెం (914) బ్లాకుల్లో ఖనిజ అన్వేషణకు జేఎస్‌డబ్ల్యూ ఇప్పటికే లైసెన్స్ పొందింది. మరో మూడేళ్లలో అన్వేషణ పూర్తిచేసి, వాటికి లీజులు పొందాల్సి ఉంది. వీటిలో దాదాపు 800 మిలియన్ టన్నుల నిల్వలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రి మండలం మిన్నయ్యగారిపల్లెలో 330 హెక్టార్లకు ఎంఐఎస్‌టీఎస్ఐఎల్-వీఆర్ఆర్ సంస్థ ఖనిజాన్వేషణ లైసెన్స్?ను పొందింది. అలాగే చిత్తూరు జిల్లా శివపురం(626) బ్లాక్‌కు జేఎస్‌డబ్ల్యూ మైన్స్, సూదుకొండ (900 హెక్టార్లు) బ్లాక్‌కు ఏపీఎండీసీ, ఎర్రకొండ(1,500)బ్లాక్‌కు ఆర్కే ఎర్త్ రిసోర్స్ సంస్థలు ఖనిజాన్వేషణ లీజులు పొందాయి.

**ఖనిజాన్వేషణ లైసెన్సుల జారీ వేగవంతం**
వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రి పరిధిలోని వాడేపల్లి-(535), నాగాయ్యపల్లె-(239), పగడాలపల్లె-(227), లేతపల్లె (వెయ్యి హెక్టార్లు), లక్కమవాండ్లపల్లె-(300), కర్నూలు జిల్లా గూటుపల్లి- (29.7 హెక్టార్లు) బ్లాకులకు వేలం వేసి, ఖనిజాన్వేషణ లైసెన్సుల జారీ వేగవంతం చేస్తారు. వీటిలో దాదాపు 311 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయని అంచనా.మరోవైపు అనంతపురం జిల్లా కర్ణాటక సరిహద్దులోని ఓబుళాపురంలో 190 హెక్టార్లలో 100 మిలియన్ టన్నుల హెమటైట్ రకం(హై గ్రేడ్) ఖనిజం లభిస్తుంది. ఓబుళాపురం లీజుల్లో గతంలో గాలి జనార్దన్‌రెడ్డి సాగించిన అక్రమ తవ్వకాలపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ కేసు కొలిక్కి వచ్చాక తవ్వకాలకు అనుమతిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం రానుంది.

## ఇక వారానికి 48 గంటలే పని

- ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపు
- కొత్త లేబర్ కోడ్‌లపై కేంద్రం గెజిట్ నోటిఫికేషన్

**టి మీడియా, మే 11 ఢిల్లీ బ్యూరో :**




వారానికి 48 గంటల పని పరిమితి, తప్పనిసరిగా వారానికొక విశ్రాంతి దినం, ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపుపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లను జారీచేసింది. దీంతో గతంలో నాలుగు కార్మిక కోడ్‌లలో చేసిన ఈ ప్రతిపాదనలు అధికారిక హోదాను పొందాయి. దేశవ్యాప్తంగా కంపెనీలు వీటిని ఇక కచ్చితంగా పాటించాల్సిందే. వాస్తవానికి నాలుగు కార్మిక కోడ్‌లు 2025 నవంబరు 21 నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే మే 8, 9 తేదీల్లో వాటికి సంబంధించిన తుది నిబంధనలు, నియమాలతో కేంద్ర ప్రభుత్వం దాదాపు 30 అధికారిక గెజిట్‌లను ప్రచురించింది. దీంతో ఈ కార్మిక సంస్కరణల ప్రక్రియ పూర్తయింది.

**కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు**
కేంద్ర సర్కారు తాజాగా ప్రచురించిన గెజిట్ నోటిఫికేషన్లలోని అత్యంత కీలకమైన అంశం కార్మికుల కనీస వేతనం. కేంద్రం తొలుత విడుదల చేసిన నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో కనీస వేతనాన్ని ఎలా లెక్కించాలి అనే దానిపై స్పష్టమైన ఫార్ములాను, ప్రమాణాలను పేర్కొంది. కానీ, తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నిబంధనలలో ఆ లెక్కింపు సూత్రాన్ని ప్రభుత్వం తొలగించింది. దీనికి బదులుగా, కనీస వేతన ప్రమాణాలను భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక లేదా సాధారణ ఉత్తర్వు ద్వారా

మిగతా 4లో..

## బండి భగీరథ్‌పై విచారణ మొదలుపెట్టండి

- డీజీపీకి రేవంత్‌రెడ్డి ఆదేశం



**టి మీడియా, మే 11, హైదరాబాద్ బ్యూరో:**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని సీఎం ప్రశ్నించారు. కేసు వివరాలను రేవంత్‌రెడ్డికి డీజీపీ వివరించారు. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని తెలిపారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి డీజీపీని ఆదేశించారు.

**విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు**
మరోవైపు బండి భగీరథ పోక్సో కేసుపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి వివరాలు తెప్పించుకున్నారు. పోక్సో కేసు విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు.


**అసలేం జరిగింది**
భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం పోక్సో కేసు నమోదైంది. తన కుమార్తెను భగీరథ్ వేధిస్తున్నారంటూ ఓ బాలిక(17) తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల కింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు బాలికతోపాటు ఆమె తల్లిదండ్రులు నగదు కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే బండిభగీరథ్ కరీంనగర్ టూటౌన్ ఠాణాలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

**భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులోని వివరాలు**
బాలికకు ఓ కామన్‌ఫ్రెండ్ ద్వారా సాయి భగీరథ్‌తో పరిచయం ఏర్పడింది. గతేడాది డిసెంబరు 31వ తేదీన భగీరథ్ ఆమెను మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్?నకు తీసుకువెళ్లి బలవంతంగా మద్యాన్ని తాగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం అసభ్యంగా తాకేందుకు ప్రయత్నించగా తప్పించుకొని వచ్చినట్లుగా కంప్లైంట్?లో వెల్లడించారు. అంతకుముందు అక్టోబరు నెలలో సైతం నానక్‌రాంగూడలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉండిపోవాలని బలవంతం చేసినట్లు పేర్కొన్నారు. సుచిత్ర సర్కిల్‌లోని తమ ఇంటి సమీపంలోనూ అసభ్యకరంగా వ్యవహరించేందుకు ప్రయత్నించినట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్మల్‌లో తన కుమార్తెపై తప్పుడు ఫిర్యాదు చేయించారని బాధితురాలి తల్లి వాపోయారు. తీవ్ర మానసిక, శారీరక వేదనకు గురైన తన కుమార్తె జనవరి 19, 26వ తేదీల్లో బలవన్మరణానికి యత్నించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**బండి భగీరథ్ ఇచ్చిన ఫిర్యాదు వివరాలు**
మరోవైపు భగీరథ్ ఇచ్చిన ఫిర్యాదుపై కరీంనగర్ పోలీసులు నమోదు చేసిన కేసులోని వివరాల మేరకు.. స్నేహం పేరుతో ఆ అమ్మాయి తనకు దగ్గరైందని భగీరథ్ తన కంప్లైంట్?లో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె కుటుంబంలో జరిగే వేడుకలకు హాజరైనట్లుగా తెలిపాడు. ఆమె కుటుంబ సభ్యులు, ఇతర ఫ్రెండ్స్?తో కలిసి విజయవాడ, అరుణాచలం, తిరుమల ఆలయాలకు కలిసి వెళ్లామన్నారు. కొన్ని రోజుల తర్వాత వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందని అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని తనను బలవంతపెట్టారని భగీరథ్ ఆరోపించారు. అందుకు తాను తిరస్కరించడంతో నగదు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారన్నారు.ఒకవేళ వారు అడిగిన డబ్బు ఇవ్వకుంటే తప్పుడు కేసు పెడతామని బెదిరించారని ఆ భయంతో తాను రూ.50 వేలు ఇచ్చినట్లు వెల్లడించారు. అయితే, ఐదు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, ఒకవేళ ఇవ్వకుంటే అమ్మాయి తల్లి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు అమ్మాయితోపాటు ఆమె తల్లిదండ్రులిద్దరిపై బీఎన్ఎస్(భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 308(5), 351(2), 61(2) రెడ్‌విత్ 3(5)ల కింద కేసు నమోదు చేశారు.

## విశాఖ నగరం మీద కాలుష్య మేఘం

**టి మీడియా, మే 11, విశాఖపట్నం :**



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని, పర్యాటక స్వర్గధామం విశాఖపట్నం ప్రస్తుతం కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతోంది. ఒకప్పుడు ఆహ్లాదకరమైన సముద్రపు గాలితో సేదతీర్చిన ఈ నగరం, నేడు విషతుల్యమైన బొగ్గు పొడితో నిండిపోతోంది. విశాఖ , గంగవరం పోర్టుల కార్యకలాపాలు నగరం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అక్కడి కార్గో హ్యాండిలింగ్ , రవాణాలో జరుగుతున్న ఘోరమైన వైఫల్యాలు స్థానిక ప్రజల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. ప్రధానంగా ఓపెన్ యార్డ్‌లలో బొగ్గు, ఇనుప ఖనిజాన్ని నిల్వ చేయడం వల్ల గాలి వీచినప్పుడల్లా ఆ దుమ్ము నగరంపైకి వ్యాపిస్తోంది. ఈ ఖనిజాలను లారీల ద్వారా తరలించేటప్పుడు టార్పాలిన్లు కప్పకపోవడం, నిల్వ ఉంచిన గుట్టలపై వాటర్ గన్స్, స్ప్రింక్లర్ల ద్వారా నీళ్లు చిలకరించకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల గాలిలో కాలుష్య కారకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం కార్గోను మూసి ఉంచాల్సిన చోట, బహిరంగంగా వదిలేయడం వల్ల నగరం నల్లటి పొరతో కప్పబడిపోతోంది.ఈ కాలుష్యం ప్రభావం నేరుగా ప్రజల ఆరోగ్యంపై పడుతోంది. నగరంలోని పలు ప్రాంతాల్లో స్థానికులు ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులు, తీవ్రమైన కంటి సమస్యలు , గుండె జబ్బులతో బాధపడుతున్నారు. ముఖ్యంగా పసిపిల్లలు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇళ్లలోకి నల్లటి బొగ్గు పొడి విపరీతంగా చేరుతోందని, రోజుకు పది సార్లు ఇల్లు తుడుచుకోవాల్సిన పరిస్థితి ఉందని మహిళలు ఆవేదన

మిగతా 4లో..

# ఓట్ల తొలగింపు అంశంపై సుప్రీంకోర్టు వెసులుబాటు

- కొత్త పిటిషన్లకు అనుమతి!

**టీ మీడియా, మే 11, ఢిల్లీ బ్యూరో :**



బంగాల్?లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల తొలగించిన అంశంపై కొత్తగా పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టు సూచించింది. ఓట్ల తొలగింపు వల్ల బంగాల్ ఎన్నికల ఫలితాలు ప్రభావితమయ్యాయని భావిస్తున్న వారు, సంబంధిత విభాగాల్లో మళ్లీ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని పేర్కొంది. బంగాల్?లోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్?ఐఆర్? ద్వారా తొలగించిన ఓట్ల సంఖ్య కంటే, అభ్యర్థుల గెలుపు మెజారిటీ తక్కువగా ఉందని మాజీ సీఎం మమతా బెనర్జీ సహా పలువురు ఆరోపించారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన సీజేఐ సూర్యకాంత్?, జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీల ధర్మాసనం, ఓట్ల తొలగింపు అంశంపై కొత్త పిటిషన్లు దాఖలు చేయవచ్చని పేర్కొంది.అంతకు ముందు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్?ఐఆర్?) ప్రభావం, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పడిందని టీఎంసీ సుప్రీంకోర్టుకు తెలిపింది. ఎస్?ఐఆర్ వల్ల కనీసం 31 స్థానాల్లో ఫలితాలు ప్రభావితమయ్యాయని పేర్కొంది. తృణమూల్ తరఫు న్యాయవాదులు కల్యాణ్ బెనర్జీ, మేనక గురుస్వామి తమ వాదనలు వినిపిస్తూ, ఎస్?ఐఆర్ ప్రక్రియ చేపట్టి, బంగాల్?లో ఏకంగా 91 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని, దీని వల్ల ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యాయని పేర్కొన్నారు. కనీసం 31 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బీజేపీ, తృణమూల్ అభ్యర్థుల మధ్య ఉన్న ఓట్ల తేడా కంటే, ఎస్?ఐఆర్ ద్వారా తొలగించిన ఓట్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఉదాహరణకు, ఒక నియోజక వర్గంలో టీఎంసీ అభ్యర్థి కేవలం 862 ఓట్ల తేడాతో ఓడిపోగా, అదే కేంద్రంలో ఎస్?ఐఆర్? ద్వారా 5000 కంటే ఎక్కువ మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని వారు సర్వోన్నత న్యాయస్థానానికి తెలిపారు. అంతేకాదు బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ మధ్య ఓట్ల తేడా కేవలం 32 లక్షలు మాత్రమేనని కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. మరోవైపు ఎస్?ఐఆర్? ట్రిబ్యునల్? పనిచేస్తున్న వేగాన్ని బట్టి చూస్తే, ఇప్పటి వరకు పెండింగ్?లో ఉన్న 34 లక్షల తొలగించబడిన ఓటర్ల సమస్యను పరిష్కరించడానికి మరో నాలుగు ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

అయితే ఎన్నికల కమిషన్? ఈ వాదనలను తీవ్రంగా ఖండించింది. ఈ విషయంలో 'ఎలక్షన్ పిటిషన్' దాఖలు చేయడమే సరైన మార్గమని పేర్కొంది. ఎస్?ఐఆర్? ప్రక్రియ, ఓటర్ల చేర్పులు, తొలగింపులపై వచ్చే అభ్యంతరాల విషయంలో పోల్ ప్యానెల్? జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేసింది.

**ఎన్ఐఏ దర్యాప్తు**

మరోవైపు బంగాల్?, మాల్దాలోని మోతాబరిలో న్యాయమూర్తులను ముట్టడించిన అంశంపై సుప్రీంలో విచారణ జరిగింది. అయితే ఈ కేసుపై ఎన్?ఐఏ దర్యాప్తు నివేదికను సమర్పించడానికి అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్?వీ రాజు మరింత సమయం కోరారు. దీనితో చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వచ్చే రెండు నెలల్లో దర్యాప్తును పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని ఆదేశించింది. అంతేకాదు, నిందితులపై అని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది.ఇటీవల ముగిసిన బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో, మొత్తం 294 సీట్లకుగాను బీజేపీ 207 సీట్లు కైవసం చేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 80 సీట్లకే పరిమితమై ఓటమి పాలైంది. దీనితో బంగాల్?లో తొలిసారి బీజేపీ సర్కార్? కొలువుదీరింది. కాగా, ఈసారి జరిగిన బంగాల్? ఎన్నికల్లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదు అయ్యింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎంత భారీ ఎత్తున ఓటింగ్ నమోదు కావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

# అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో:**



రైతులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. వరి, మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వనపర్తి మార్కెట్ యార్డులో మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల చెరువు, చినగుంటపల్లి, గోపాల్పేట కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నిరంజన్ రెడ్డి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, తేమ పేరుతో మిల్లర్లు, అధికారులు రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు.రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగోలు చేయకుండా నెలల తరబడి వేచి పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. "ప్రతి గింజ కొంటాం" అని చెప్పిన మంత్రులు, అధికారులు మాటలు అమలుకాకపోవడం బాధాకరమన్నారు.రైతుబంధు, సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా లేకపోయినా రైతులు కష్టపడి పండించిన వరి, మొక్కజొన్నను కొనుగోలు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. ట్రాన్స్పోర్ట్, హమాలీలు, గన్నీ బ్యాగుల కొరత కూడా ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. యాసంగి పంటలో తరుగు ఉండదని తెలిసినా క్వింటాకు 10 కిలోల వరకు తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం యాసంగిలో 65 లక్షల 45 వేల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, సుమారు కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 15-16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో 16 లక్షల 46 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎక్కడ చూసినా మొక్కజొన్న రాశులు కనిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క క్వింటా కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు.కేసీఆర్ హయాంలో రైతులకు సకాలంలో యూరియా, విద్యుత్, సాగునీరు అందించడంతో పాటు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు జరిగేదని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, కె. మాణిక్యం, భాను ప్రకాష్, రఘువర్ధన్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, సర్పంచ్ కె. స్వప్న భాస్కర్, బి. బాలరాజు, తిరుపతయ్య, ధర్మా నాయక్, హేమంత్ ముదిరాజ్, వెంకట్ సాగర్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, పోతులపల్లి రాజు, నందిమల్ల రమేష్, కవితా నాయక్, నీలస్వామి, గులాం ఖాదర్ ఖాన్, హరీఫ్, ఏ.కే. పాషా తదితరులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు పరిష్కరించాలి.

# అక్రమ నీటి దందా

- కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

**టి మీడియా, మే 11, జిన్నారం/ అమీన్ పూర్:**



జిన్నారం మండలంలోని కొర్లకుంట, కిష్టయ్యపల్లి, గడ్డపోతారం, ఖాజిపల్లి, బొల్లారం ప్రాంతాల్లో పరిశ్రమలు, కంపెనీలకు అక్రమ నీటి దందా జోరుగా సాగుతోంది. స్థానిక వనరులను, ముఖ్యంగా రైతుల పొలాల్లోని బోరుబావులను అక్రమంగా వాడుకుంటూ నీటి మాఫియాభారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.నీటి అవసరం ఎక్కువగా ఉండటంతో, సమీప పొలాల్లోని బోరుబావుల నుండి 24 గంటలూ నీటిని తోడేస్తున్నారు.అనుమతి లేకుండా ప్రభుత్వ భూములు, వ్యవసాయ పొలాల్లో బోర్లు వేసి, అక్రమంగా నీటిని తరలిస్తున్నారు.నిత్యం లక్షల లీటర్ల నీటిని ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు రవాణా చేస్తూ, కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారు. ఇంత దందా సాగుతున్నా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ నీటి తరలింపు వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి, ఆయా ప్రాంతాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరికలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమ నీటి దందా ను ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

**టి మీడియా, మే 11, భద్రాద్రి కొత్తగూడెం:**



జనగణన కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి ప్రారంభమైన ఇంటింటి సర్వే అత్యంత కీలకమైన ప్రక్రియ అని, అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహ గణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రత్యేక చార్జ్ అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు సర్వే పూర్తైన అనంతరం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్ కిట్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే అదనంగా మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. నేటి నుండి ప్రారంభమైన గృహ గణన ప్రక్రియ జూన్ 9వ తేదీ వరకు కొనసాగనుందని తెలిపారు. ఈ కాలంలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి నిర్దేశిత ఫార్మాట్లో వివరాలను నమోదు చేయనున్నారని చెప్పారు. ఇంటి నంబర్, గదుల సంఖ్య, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు, ద్విచక్ర వాహనాలు లేదా కార్ల వివరాలు, మొబైల్ నంబర్ వంటి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు .ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనలో ఈ గణాంకాలు కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జనగణన సర్వేను విజయవంతం చేయాలని సూచించారు.

# బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి

- బీజేపీ, కాంగ్రెస్ ది చీకటి స్నేహం: బీఆర్ఎస్ నేతలు


**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో:**



మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ, రాజ్యాంగ పదవిలో ఉండి "బేటీ బచావో, బేటీ పడావో" అంటూ ఉపన్యాసాలు ఇచ్చే కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు సాయి భగీరథ్పై నమోదైన కేసులో వెంటనే చర్యలు తీసుకునేలా చూడాలని డిమాండ్ చేశారు. కేటీఆర్పై డ్రగ్స్ ఆరోపణలు చేసిన బండి సంజయ్ వాటిని నిరూపించలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం తన కుమారుడిపై నమోదైన పోక్సో కేసులో మాత్రం స్పందించకుండా ఉండటం దురదృష్టకరమన్నారు. పోక్సో కేసు నమోదై 50 గంటలు గడిచినా ఇప్పటివరకు అరెస్టు జరగకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య చీకటి స్నేహం కారణంగానే నిందితుడిని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.
బాధిత కుటుంబాన్ని బెదిరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, పారదర్శక విచారణ చేపట్టాలని కోరారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, కె. మాణిక్యం, గంధం పరంజ్యోతి, రఘువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, ప్రేమ్నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, నీలస్వామి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, ధర్మా నాయక్, అస్లాం, కవితా నాయక్, ఇమ్రాన్, సూర్యవంశం గిరి, మునికుమార్, చిట్యాల రాము, పోతులపల్లి రాజు, సయ్యద్ జెమిల్, నందిమల్ల రమేష్, విష్ణు సాగర్, జె. శ్రీనివాసులు, చిలుక సత్యం, మంద రాము, నందిమల్ల సుబ్బు, అనపటి రాము తదితరులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్లను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు

**టీ మీడియా, మే 11, ఆత్మకూరు:**




ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని బీజేపీ రాష్ట్ర నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి నెరవేర్చారు. పట్టణంలోని బీసీ కాలనీ ఆరో వార్డులో తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆత్మకూరు అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు డీకే అరుణమ్మ మద్దతుతో పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, కౌన్సిలర్ పుల్లరి భరత్, జిందే జ్యోతి, చెట్ల లలిత, జిల్లా నాయకులు కే. ఆనంద్, ఆంజనేయులు ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు సురేష్, పుల్లరి రమేష్, అశోక్ భూపాల్, సమ్మద్, రాఘవేంద్ర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి , బీసీ కాలనీకి చెందిన బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కారు, బైక్ ఢీ-ఐదుగురి మృతి

- మహిళ పరిస్థితి విషమం

**టి మీడియా, మే 11, మహబూబ్నగర్ :**



మహబూబ్?నగర్? జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైపాస్? రోడ్డులోని పాలకొండ సమీపంలో స్పోర్ట్స్? బైక్, కారు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృతి చెందగా, మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బైక్?పై ఉన్న ఇద్దరు, కారులో ఉన్న ముగ్గురు మృత్యు ఒడిలోకి చేరారు. కారులో మృతి చెందిన వారిని ఆమిర్ (18 నెలలు), ఉజేఫా (8), గౌసియా (30)గా గుర్తించారు. కాగా మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషయమంగా ఉంది. అధిక వేగమే ఈ ప్రమాదానికి కారణమా? లేదంటే ఇంకేదైనా కారణం ఉందా అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఆశ్రమంలో అన్నదానం

**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం తాడిపత్రి మాజీ సర్పంచ్ జోగు శాంతన్న మనమరాలు, ప్రియాంక క్రాంతి కుమార్ మొదటి కూతురు పుట్టినరోజు కార్యక్రమం చిట్యాల దగ్గర గల చేయూత ఆశ్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జోగు శాంతన్న మాట్లాడుతూ ఈ ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బిడ్డలకు మంచి సేవలు చేస్తున్నారు. మునుముందు ఈ ఆశ్రమం మరింత అభివృద్ధి చెంది పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. జిల్లా మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంధం నాగరాజు, తాడిపత్రి మహేష్, బాల వర్ధన్, చంద్రకాంత్, పాల్గొన్నారు.

# తెలంగాణ దేవాదాయ శాఖలో ఉద్యోగాలు

- నోటిఫికేషన్ విడుదల

**టి మీడియా, మే 11, హైదరాబాద్ బ్యూరో:**




తెలంగాణ దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ దేవాలయాలు, ధార్మిక సంస్థల్లో కొత్తగా 190 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పోస్టులన్నీ రెవెన్యూ (దేవాదాయ) శాఖ పరిధిలోని కమిషనర్ కార్యాలయం పరిధిలో భర్తీ కానున్నాయి. టీజీపీఎస్సీ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టులను మూడు గ్రేడ్లలో భర్తీ చేస్తారు. గ్రేడ్ 1 ఈవో పోస్టులు 41, గ్రేడ్ 2 ఈవో పోస్టులు 62, గ్రేడ్ 3 ఈవో పోస్టులు 87 వరకు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన షార్ట్ నోటిఫికేషన్ను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం పోసుల వివరాలు ఈ కింద చెక్ చేసుకోండి..

**జోన్ల వారీగా పోస్టుల వివరాలు**

చార్మినార్ జోన్లో పోస్టుల సంఖ్య: 67యాదాద్రి-భువనగిరి జోన్లో పోస్టుల సంఖ్య: 48జోగులాంబ జోన్లో పోస్టుల సంఖ్య: 28భద్రాద్రి-కొత్తగూడెం జోన్లో పోస్టుల సంఖ్య: 20బాసర జోన్లో పోస్టుల సంఖ్య: 14రాజన్న జోన్లో పోస్టుల సంఖ్య: 7కాళేశ్వరం జోన్లో పోస్టుల సంఖ్య: 6
దేవాదాయ శాఖలో ఖాళీగా ఉన్న ఈ పోస్టులకు ప్రభుత్వ అనుమతి లభించడంతో పూర్తి వివరాలతో కూడిన అధికారిక నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది. ఆర్థిక శాఖ క్లియరెన్స్తో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పోస్టుల భర్తీకి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తుంది. డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో రాత పరీక్ష ద్వారా ఈ పోస్టులకు ఎంపిక చేస్తారు. డిగ్రీ అర్హత కలిగిన హిందూ అభ్యర్థులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్హతలు, దరఖాస్తు విధానం, దరఖాస్తు తేదీలు, ఎంపిక విధానం వంటి ఇతర వివరాలు అధికారిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత చెక్ చేసుకోవచ్చు.

# ప్రమాద బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**టీ మీడియా, మే 11, ఖమ్మం:**




జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేసింది. సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా నున్నా నాగేశ్వరరావు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొనుగోలు జాబితాల్లో ఆలస్యం, కాటాలు వేయడంలో నిర్లక్ష్యం, ట్రాన్స్పోర్ట్ సమస్యలు, దళారుల అక్రమ వసూళ్లు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యానికి వెంటనే కాటాలు వేయించి, కాటా వేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే ట్రాన్స్పోర్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్పోర్ట్ పేరుతో రైతుల నుంచి టిక్కీకి అదనంగా వసూలు చేస్తున్న అక్రమ దోపిడీని అరికట్టాలని, "తరుగు" పేరుతో జరుగుతున్న అన్యాయ కోతలను నిలిపివేయాలని కోరారు. అకాల వర్షాల వల్ల జిల్లాలో అనేక ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న, వరి పంటలు దగ్ధమవడంతో పాటు 55 గొర్రెలు మృతి చెందగా, మరో 50 గొర్రెలు గాయపడ్డాయని తెలియజేశారు. బాధిత రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి, ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, పాతర్లపాడు గ్రామ నాయకులు అచ్చయ్య బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మక్క రైతుల ఆగ్రహం

- కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంపై రాస్తారోకో

**టి మీడియా, మే 11, తొర్రూరు :**



మహబూబాబాద్ జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతులకు కష్టాలు మొదలయ్యాయి. సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, కాంటా వేయడంలో జాప్యం వంటి కారణాలతో జిల్లాలోని మార్కెట్ యార్డులు మొక్కజొన్నలతో నిండిపోయాయి. గన్ని బ్యాగులు, లారీల కొరత తీవ్రంగా ఉండటంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో మార్కెట్ యార్డులన్నీ మక్క బస్తాలతో కిక్కిరిసిపోయి, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పరిస్థితి మరింత దారుణంగా మారింది. కాంటా వేసిన మొక్కజొన్నను పూర్తిస్థాయిలో తరలించకపోవడంతో రైతులు రోజులు తరబడి అక్కడే ఉండాల్సి వస్తోంది. సుమారు 5000 బస్తాల మక్క నిల్వ ఉండగా, లారీల కొరత కారణంగా వాటిని తరలించలేక పోతున్నామని అధికారులు స్వయంగా చెబుతున్నారు. అలాగే సుమారు 25 వేల గన్ని బ్యాగులు అవసరం ఉండగా, కేవలం 5000 బ్యాగులు మాత్రమే సరఫరా చేసినట్లు సమాచారం. ఈ పరిస్థితులపై ఆగ్రహం చెందిన రైతులు సోమవారం మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మొద్దులు అడ్డంగా పెట్టి రాస్తారోకో చేపట్టారు. దీంతో రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులను శాంతింపజేయడానికి ప్రయత్నించినప్పటికీ, రైతులు వెనక్కి తగ్గకుండా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నెల రోజులుగా మార్కెట్లో పోసిన మక్కను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంటా వేసిన బస్తాలను లారీల్లో ఎక్కించే వరకు రైతులే కాపలా కాస్తూ, తమ ఇళ్ల నుంచి భోజనం తెచ్చుకుని మార్కెట్ యార్డుల వద్దే రోజులు గడపాల్సి వస్తోందని వాపోతున్నారు. గన్ని బ్యాగుల కొరత కూడా రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన గన్ని బ్యాగులు, లారీలు అందుబాటులోకి తీసుకురావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## బుచ్చిరామయ్యకు ఉదయ్ రాజు శుభాకాంక్షలు

**టీ మీడియా మే 11, ముదిగొండ**



కాంగ్రెస్ పార్టీ ముదిగొండ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గుడిపూడి బుచ్చిరామయ్యని మండల కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రటరీ తోటమల్ల ఉదయ్ రాజు సోమవారం వెంకటాపురం గ్రామంలో బుచ్చిరామయ్య నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. నిబద్ధతగల కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించినందుకు దక్కిన గౌరవంగా అభివర్ణించారు. శాలువా కప్పి సన్మానించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


**టీ మీడియా, మే 11, కూసుమంచి :**



వ్యవసాయ సాగులో పెట్టుబడులు రాక అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. తెలిసిన వివరముల ప్రకారం చౌటపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త దామళ్ల సుధాకర్ (40) తనకు ఉన్న సొంత 5 ఎకరముల భూమితో పాటు మరో 10 ఎకరముల భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయ సాగు చేశాడు. పంట దిగుబడి రాకపోవడంతో వ్యవసాయం కి చేసిన అప్పుల భారం అధికమైంది. దాంతో మనస్థాపం కి గురైన దామల సుధాకర్ (40) ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు సుధాకర్ కి భార్య అయిన చౌటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దామళ్ళ మమత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే సుధాకర్ ఆత్మహత్య సంఘటన పూర్తి వివరములు ఇంకా తెలియాల్సి ఉంది.

## జనగణన ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా, మే 11, కొణిజర్ల:**



మండల కేంద్రంలో జనగణన ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా జిల్లా ప్రధాన జనగణన అధికారి అయిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే తీరును, వివరాల నమోదు ప్రక్రియను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి సమాచారాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ జనగణన అధికారులు (సి.పి.ఓ) ఏ. శ్రీనివాస్, వై.డి. శ్రీకాంత్,తహశీల్దార్ ఎన్. అరుణ పాల్గొన్నారు. (ఏ.ఎస్.ఓ) ఎన్. తిరుపతి రావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్, నరేష్, ఎన్యుమరేటర్ బి. హనుమ, సూపర్వైజర్ ఎం. ప్రసాద్ రావు తమ విధుల్లో నిమగ్నమై కలెక్టర్కు వివరాలు అందించారు. జనగణనను విజయవంతం చేసేందుకు ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.

# విల్లాల పేరుతో భారీ స్కామ్?

- 42 మంది నుంచి రూ.39.57 కోట్లు వసూలు

**టి మీడియా, మే 11, హైదరాబాద్ బ్యూరో:**

ఈ మధ్యకాలంలో జరిగే మోసాల్లో ఎక్కువగా బయటపడుతున్నవి రియల్?ఎస్టేట్? మోసాలే. అక్కడ ఫ్లాట్? ఉంది, ఇక్కడ ఫ్లాట్? ఉందంటూ అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయంటూ కొందరు మభ్యపెడుతున్నారు. అమాయకులను బురిడీ కొట్టించి డబ్బులు దండుకుంటున్నారు. తాజాగా ఇలాంటిదే ఓ భారీ ప్రీలాంచ్? మోసం రాజధాని శివారులో వెలుగులోకి వచ్చింది. ఈ స్కామ్?లో మొత్తం 42 మంది బాధితులు బలైపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



**రూ.39.57 కోట్లు వసూలు**

ఆర్?ఎస్?ఆర్? గ్రీన్?వే ఇన్?ఫ్రా ప్రైవేట్? లిమిటెడ్? పేరిట రామలింగం శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి ఓ కంపెనీని స్థాపించారు. సంగారెడ్డి జిల్లా పటాన్?చెరువు మండలం పోచారం గ్రామ పరిధిలో విల్లాలు నిర్మించబోతున్నామని ప్రచారం చేశారు. టెలికాలర్స్? ద్వారా పలువురికి కాల్? చేసి ఈ ప్రాజెక్ట్? గురించి తెలియజేశారు. దీనిని నిజమని నమ్మిన కొందరు ముందుగానే డబ్బులు కట్టారు. ఈ విధంగా ఆ కంపెనీ 42 మంది నుంచి మొత్తం రూ.39.57 కోట్లు వసూలు చేసి మోసగించింది.

**మోసం బయటపడిందిలా**

2023 జనవరిలో ఆర్?ఎస్?ఆర్? గ్రీన్?వే ఇన్?ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్? సంస్థ టెలికాలర్?నంటూ హైదబాద్?లోని మియాపూర్?లో నివసించే వెంకట కోటేశ్వరరావు అనే వ్యక్తికి రవి పేరుతో ఒకరు ఫోన్? చేశారు. రాకెట్రీ పేరుతో తమ సంస్థ పటాన్చెరు మండలం పోచారంలో ఓఆర్ఆర్ ఎగ్జిట్–3కి దగ్గర్లో 13.22 ఎకరాల్లో విల్లాల ప్రాజెక్టు చేపడుతున్నామని, విల్లా కొనుగోలు చేయాలని టెలికాలర్ తెలిపారు.

**ఫేక్ స్థలాన్ని చూపించి నమ్మించిన ఏజెంట్?**

వారి మాటలు నమ్మిన కోటేశ్వరరావు వారం తర్వాత రవిని కలిసి పోచారంలోని ప్రాజెక్టు స్థలానికి వెళ్లారు. అక్కడ రవి ఓ స్థలాన్ని చూపించి అక్కడే విల్లాలను నిర్మిస్తున్నామని మభ్యపెట్టారు. పోచారంలోనే కాకుండా ఇంకా పలు చోట్ల ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలియజేశారు. కోటేశ్వరరావు కొండాపూర్?లోని ఆర్?ఎస్?ఆర్? గ్రీన్?వే కార్యాలయానికి వెళ్లాడు. అక్కడ కంపెనీ డైరెక్టర్? రామలింగం శ్రీకాంత్?రెడ్డిని కలిశారు.

**నెల రోజుల్లో హెచ్?ఎండీఏ, రెరా అనుమతులు**

రామలింగం శ్రీకాంత్?రెడ్డి కోటేశ్వరరావుకు ఈ ప్రాజెక్ట్? గురించి పూర్తిగా వివరించారు. దీని కోసం వారి సంస్థ సూర్యోదయ గ్రూపుతో ఒప్పందం చేసుకున్నారన్నారు. ఆ గ్రూపునకు స్వామిరెడ్డి, రెడ్డి శారద భాగస్వాములని చెప్పారు. ఈ ప్రాజెక్ట్?కు నెల రోజుల్లో హెచ్?ఎండీఏ, రెరా అనుమతులు వస్తాయన్నారు. ఒకవేళ విల్లాలు కొనుగోలు చేయాలంటే విస్తీర్ణాన్ని బట్టి 20 నుంచి 100 శాతం వరకూ డబ్బు చెల్లించాలని శ్రీకాంత్?రెడ్డి వివరించారు. వీరి మాటలకు నమ్మకం కలిగిన కోటేశ్వరరావు రూ.3.57 కోట్లు చెల్లించి, 4 విల్లాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు.

**పోలీసులను ఆశ్రయించిన బాధితుడు :**

డబ్బులు చెల్లించిన కొన్ని రోజులకు ఈ ప్రాజెక్ట్?కు సంబంధించి ఎలాంటి అనుమతులు రాలేదని కోటేశ్వరరావు తెలుసుకున్నారు. అనంతరం రవి చూపించిన స్థలంలో గార్నెట్ సూర్యోదయ గ్రూపు పేరుతో ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని గమనించారు. ఆర్ఎస్ఆర్ గ్రీన్వే ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడేందుకు ప్రయత్నించగా స్పందించడం మానేశారు. నిందితులు మొత్తం 42 మంది నుంచి రూ.39.57 కోట్లు వసూలు చేసినట్లు కోటేశ్వరరావు తెలుసుకున్నారు. ఈ మేరకు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించారు.

## సువేందు అధికారి పీఏ హత్య కేసు

- ముగ్గురు షార్ప్షూటర్లు అరెస్టు

**టి మీడియా, మే 11, ఢిల్లీ బ్యూరో :**




బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) చంద్రనాథ్? రథ్ హత్య కేసు దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసుకు సంబంధించి ఉత్తరప్రదేశ్?కు చెందిన ముగ్గురు షార్ప్?షుటర్లను పోలీసులు అరెస్టు చేశారు. వారిని కఠిన భద్రత మధ్య కోల్?కతాకు తరలించి, విచారణ చేశారకు. అత్యంత ప్రణాళికాబద్ధంగా చేసిన ఈ హత్యకు బిహార్?తో లింకులు ఉన్నాయని, డిజిటల్ ఆర్థిక లావాదేవీలు, వ్యవస్థీకృత నేరగాళ్ల హస్తం ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. నిందితులను సోమవారం బరాసత్? జిల్లా కోర్టులో హాజరుపరిచి, తదుపరి విచారణ కోసం పోలీస్? కస్టడీ కోరనున్నట్లు తెలుస్తోంది. బంగాల్? రాష్ట్ర పోలీసుల ప్రకారం, డిజిటల్ ఆధారాలు, లావాదేవీల రికార్డులు, ఘటనా స్థలంలో లభించిన క్లూస్ అధారంగా నిందితులను పట్టుకున్నారు. సీఐడీ, స్పెషల్ టాస్క్? ఫోర్స్? (ఎస్?టీఎఫ్?) బృందాలు సంయుక్తంగా ఈ కేసును కాంట్రాక్ట్ కిల్లింగ్?, అంతర్రాష్ట్ర నేర ముఠాలు, ఇతర రాష్ట్రాలతో లింకులు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాయి.

**యూపీఐ లావాదేవీలే పట్టించాయ్**

'హత్యకు ఉపయోగించినట్లు భావిస్తున్న సిల్వర్ కలర్ కారు, హావ్?డాలోని బల్లీ టోల్ ప్లాజా వద్ద చేసిన యూపీఐ లావాదేవీల ఆధారంగా ఈ కేసును ఛేదించాం. దాడికి కొద్ది సేపటి ముందే ఈ వాహనం టోల్? ప్లాజాను దాటినట్లు గుర్తించాం. డిజిటల్ చెల్లింపు ద్వారా ఒక అనుమానితుడి మొబైల్ నంబర్?ను పోలీసులు కనిపెట్టడం జరిగింది. అంతేకాదు టోల్? ప్లాజా వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్?లో కారు, అందులోని వ్యక్తులు స్పష్టంగా కనిపించడంతో దర్యాప్తునకు బలమైన ఆధారాలు లభించాయి. టోల్ రికార్డులు, మొబైల్? టవర్? లొకేషన్లు, ఆర్థిక లావాదేవీలను విశ్లేషించాం. దాడి తర్వాత దుండగులు సిల్వర్? కారును వదిలేసి, ఎరుపు రంగు కారు, మోటార్? సైకిళ్లపై పారిపోయారు. దర్యాప్తులో నిందితులకు బిహార్?తో లింకులు ఉన్నట్లు తెలిసింది. బంగాల్? ఎస్?టీఎఫ్? బిహార్?లోని బక్సర్? జిల్లాలో దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకుంది. విశాల్ శ్రీవాస్తవ అనే వ్యక్తిని విచారణ తర్వాత వదిలిపెట్టడం జరిగింది. మయాంక్ మిశ్రా, విక్కీ మౌర్య, అటల్ అనే ముగ్గురిని తదుపరి విచారణ కోసం బంగాల్?కు తరలించాం' అని పోలీసులు తెలిపారు. మరోవైపు యూపీలో ముగ్గురు షార్ప్?షుటర్లను అరెస్ట్ చేశాం. వీరిలో రాజ్?సింగ్ అనే నిందితుడిని అయోధ్యలో పట్టుకున్నట్లు సమాచారం. మిగిలిన వారి వివరాలు గోప్యంగా ఉంటారు. పక్కా ప్లాన్? జరిగిన కాంట్రాక్ట్? కిల్లింగ్ ఇదని, కేవలం ఆవేశంతో చేసిన హత్య కాదని పోలీసులు అనుమానిస్తున్నారు.

**ఇంతకీ ఏం జరిగింది?**

'మే 6వ తేదీ రాత్రి చంద్రనాథ్ రథ్ పార్టీ కార్యక్రమాలు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా, కోల్?కతా విమానాశ్రయాని కి 7కి.మీ దూరంలోని దోహారియా లేన్ వద్ద అతని ఎస్?యూవీని మరో వాహనంతో నిందితులు అడ్డుకున్నారు. వాహనం ఆగిన వెంటనే బైక్?లపై వెనుక వచ్చిన దుండగులు సమీపం నుంచి కాల్పులు జరిపారు. సుమారు 10 రౌండ్ల కాల్పులు జరపగా, చంద్రనాథ్? ఛాతీ, పొత్తికడుపులో బుల్లెట్లు దూసుకుపోయాయి. దీనితో ఆయన అక్కడికక్కడే మరణించారు. అతని డ్రైవర్? బుద్ధదేబ్? బేరా తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈ హత్య కోసం నిందితులు విదేశీ ఆయుధాలు వినియోగించడం గమనార్హం. వారు ఆస్ట్రియాకు చెందిన అత్యాధుని క 'గ్లాక్? 47 ఎక్స్?' పిస్టల్?ను ఉపయోగించారు. దీనితో విదేశీ శక్తుల ప్రమేయం లేదా వ్యవస్థీకృత నేర ముఠాల హస్యం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం' అని పోలీసులు తెలిపారు.

పశువుల అక్రమ రవాణా, బొగ్గు మాఫియా నెట్?వర్క్?కు సంబంధించిన కీలక ఫైళ్లు చంద్రనాథ్? వద్ద ఉండడమే ఈ హత్యకు కారణం కావచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనకు తెరదించుతూ బీజేపీ సర్కార్ ఏర్పడిన రెండు రోజులకే ఈ హత్య జరగడం రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపింది. ఈ ఘటనపై కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి.

## ప్రజావాణి ఫిర్యాదులు, అర్జీలను పరిష్కరించాలి

- ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో :**



వనపర్తి ఆర్డిఓ కార్యాలయంలో డివిజనల్ స్థాయిలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం, అర్జీల సత్వర పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. నేడు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 10 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్

**టీ మీడియా, మే 11, వనపర్తి:**




కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ్పై నమోదైన పోక్సో కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన నేపథ్యంలో, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ఎస్యూఐ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. టీపీసీసీ అధ్యక్షుడు , ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడుపిలుపు మేరకు జిల్లా నాయకుడు బి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వ్యక్తి అయినా చట్టం ముందు శిక్ష తప్పదని నాయకులు స్పష్టం చేశారు. రాజకీయ పలుకుబడితో కేసును ప్రభావితం చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. "బేటీ బచావో -- బేటీ పడావో" అంటూ మహిళల భద్రతపై మాట్లాడే బీజేపీ నాయకులు, తమ కుటుంబాల్లోనే ఆడబిడ్డల భద్రతను విస్మరించారని విమర్శించారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసును నిష్పక్షపాతంగా విచారించి, నిందితుడికి కఠిన శిక్ష విధించాలని కోరుతూ వనపర్తి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అధికార అహంకారంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి. బాధితురాలికి పూర్తి న్యాయం జరగాలి" అని ఎన్ఎస్యూఐ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, శివ, అబ్రార్, రఫీక్, నరేష్, కార్తీక్, రాజు, భాను, శివాజీ, పవన్ తదితరులు పాల్గొన్నారు

## 20 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

- డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి

**టీ మీడియా, మే 11, రామకృష్ణాపూర్:**




క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్లోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పట్టణంలో కాంగ్రెస్ బలోపేతం చేసే దిశగా పూర్తి స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఈ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే పలువురు నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, మరో రెండు మూడు రోజుల్లో అధికారికంగా కమిటీలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలపై కూడా స్పందించారు. ప్రతి ఆదివారం సంతకం చేసేందుకు వచ్చి మీడియా ముందు అక్రమ కేసులంటూ మాట్లాడడం సరికాదని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని వ్యాఖ్యానించారు. మరోసారి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపై నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ తరపున తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని పేర్కొంటూ, కాళేశ్వరం బ్యాక్వాటర్ ముంపుకు గురైన రైతులను గుర్తించి, భూములను సర్వే చేసి రూ.33 కోట్ల నష్టపరిహారం అందించిన ఘనత మంత్రి వివేక్ వెంకటస్వామికే దక్కుతుందని అన్నారు. చెన్నూరు నియోజకవర్గ ప్రజలు విజ్ఞానవంతులని, ప్రజల కోసం నిజంగా పనిచేస్తున్నవారు ఎవరు, రాజకీయ లాభాల కోసం అబద్ధపు ప్రచారం చేస్తున్నవారు ఎవరో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబీవి విద్యార్థినిలకు సమ్మర్ క్యాంప్

- పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, మే 11, పెబ్బేరు:**




పెబ్బేరు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో 15 రోజుల సమ్మర్ క్యాంప్ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాములు, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని క్యాంప్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని అన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఆటపాటలకు అవసరమైన గేమ్స్, పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీటి సౌకర్యం వంటి అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలని, ఉన్నత విద్యలను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి వనపర్తి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రత్యేక అధికారి పద్మారెడ్డి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలోని 15 కేజీబీవీల నుంచి వచ్చిన 120 మంది విద్యార్థినులకు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ద్వారా మ్యూజిక్, డాన్స్, పెయింటింగ్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, యోగా, కరాటే తదితర నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు ఈ సమ్మర్ క్యాంప్ను సద్వినియోగం చేసుకుని ఆసక్తిగా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, జీసీఈఓ ఇందిరాదేవి, నరసింహ గౌడ్, స్రవంతి, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఐపీఎస్ భార్య హత్య కేసు



- నిందితుల కోసం మాటువేసిన పోలీసులు

**టి మీడియా, మే 11, హైదరాబాద్ బ్యూరో :**

విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసులో నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. వారి ఆచూకీ ఇంకా చిక్కలేదు. దేశవ్యాప్తంగా కలకలం రేపిన ఈ కేసులో నిందితులు హైదరాబాద్, పుణె, నేపాల్ సరిహద్దులు ఈ మూడు ప్రాంతాల్లోనే ఉండొచ్చనే పక్కా సమాచారంతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ప్రధాన నిందితురాలు కల్పన గతంలో లఖ్నవూలో పని చేసినట్లు ఆమె సన్నిహితురాలి ద్వారా తెలిసింది. దీంతో ప్రత్యేక బృందం లఖ్నవూలోని వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నారు.

**హైదరాబాద్, పుణె, నేపాల్ సరిహద్దుల్లో ప్రత్యేక బృందాలు**

సంచలనం రేపిన విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసును పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితురాలు పని మనిషి కల్పన ముఠా కోసం హైదరాబాద్, పుణె, నేపాల్ సరిహద్దుల్లో ప్రత్యేక బృందాలు జల్లెడ పడుతున్నాయి. మరోవైపు పుణెలో ఉంటున్న కల్పన తల్లిదండ్రుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీరు నిందితులు కాకపోయినా వారి ద్వారా కల్పన ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**కల్పన భర్తకు సంబంధం ఉందనే అనుమానం**

బెంగళూరులో ఉన్న కల్పన భర్త తరచూ ఆమెతో ఫోన్లో మాట్లాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దీన్ని బట్టి అతడికి దోపిడీతో సంబంధముందనే అనుమానంతో పోలీసులు పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో దోపిడీకి పాల్పడ్డ నిందితులు తప్పించుకోకుండా ఒక బృందం ఇప్పటికే నేపాల్ సరిహద్దుల్లో గాలిస్తోంది.

**సశస్త్ర సీమాబల్ సహకారం**

నిందితుల స్వస్థలం నేపాల్ కావడంతో దోపిడీ తర్వాత కల్పన కచ్చితంగా స్వదేశానికి వెళ్తారనే అంచనాతో ఒక బృందం మాటువేసింది. నేపాల్, భారత్ సరిహద్దుల విధుల్లో ఉండే సశస్త్ర సీమాబల్ సహకారం తీసుకుంటున్నారు. అనుమానాస్పద వ్యక్తుల గురించి ఆరా తీస్తున్నారు. ఈ రెండు ప్రాంతాలతో పాటు ఒక బృందం హైదరాబాద్లోని వివిధ ప్రాంతాల్లో గాలిస్తోంది. నిందితురాలు వినయ్ రంజన్ ఇంట్లో చేరకముందు హైదరాబాద్లో కొన్నిచోట్ల పని చేసిందని పోలీసులు దర్యాప్తులో తేలింది. నిందితురాలి ఫోన్ నెంబరు ఆధారంగా అన్ని రకాల వివరాలు సేకరించి పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు.

**సమాచారం సేకరించి, పక్కా ప్లాన్**

ప్రధాన నిందితురాలు కల్పన గతేడాది ఏప్రిల్లో వినయ్ ఇంట్లో పనిలో చేరింది. వినయ్ లేని సమయంలో తనూజ ఒక్కరే నిద్రిస్తారని గుర్తించి దోపిడీకి పథకం వేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఇంట్లో ఎవరెవరు ఉంటారు? ఏ సమయంలో ఏం చేస్తారు? ఎవరెక్కడ నిద్రిస్తారు? బంగారు నగలు, ఆభరణాలు ఎక్కడ భద్రపరుస్తారో అంతా పక్కాగా సమాచారం సేకరించింది. నిందితులు కేవలం రెండు స్క్రూడ్రైవర్లతో దోపిడీ పూర్తి చేయడాన్ని బట్టి పక్కాగా పథకం అమలు చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.

**రిటైర్డ్? ఆఫీసర్ ఇల్లు అని తెలిసినా దోపిడీ**

తాను పని చేసేది విశ్రాంత ఐపీఎస్ అధికారి ఇల్లు అని తెలిసినా దోపిడీకి తెగబడటం పోలీసులను విస్తుగొలుపుతోంది. వినయ్ కుటుంబానికి కల్పన పేరు మినహా ఇతర వివరాలేవీ తెలియవని పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన పోలీసు అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని చెబుతున్నారు.

## వింత రోగాలతో వీధి కుక్కల సంచారం

- భయాందోళనలో ప్రజలు

**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో వీధి కుక్కల సంచారం రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా వింత చర్మ రోగాలతో వెంట్రుకలు పూర్తిగా ఊడిపోయిన కుక్కలు రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పట్టణంలో దాదాపు నాలుగు నుంచి ఐదు వరకు ఇలాంటి కుక్కలు సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. కాలనీల్లో గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్ . ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తూ భయపెడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని, రోడ్లపై నడిచే వారిపై కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. గతంలో కూడా పలువురు చిన్నారులు వీధి కుక్కల దాడులకు గురై గాయపడిన ఘటనలు జరిగినప్పటికీ, మున్సిపల్ అధికారులు శాశ్వత చర్యలు చేపట్టలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందించి, తర్వాత సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. పట్టణంలో వీధి కుక్కల నిర్మూలనకు చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని, మరో పెద్ద ప్రమాదం చోటుచేసుకోకముందే అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

**కుక్కల ద్వారా వ్యాధుల ముప్పు**

వీధి కుక్కల సంచారం వల్ల ప్రజలకు పలు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కుక్కకాటు ద్వారా రాబిస్ వంటి ప్రాణాంతక వైరల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. అదేవిధంగా బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్లు, పరాన్నజీవుల ద్వారా లైమ్ వ్యాధి, రాకీ మౌంటెన్ మచ్చల జ్వరం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కుక్కకాటుకు గురైన వారు వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన టీకాలు వేయించుకోవాలని సూచిస్తున్నారు. పెంపుడు కుక్కలను కూడా శుభ్రంగా ఉంచి, సమయానికి వ్యాధి నిరోధక టీకాలు వేయించడం అవసరమని వైద్యులు పేర్కొంటున్నారు.

## కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన రోడ్డు భూ బాధితులు

**టీ మీడియా, మే 11, పెబ్బేరు:**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పెబ్బేరు--వనపర్తి ప్రధాన రహదారి విస్తరణలో ప్లాట్లు, ఇండ్లు కోల్పోయిన భూ బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధాన రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయిన బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, ప్లాట్లు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు. అలాగే అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పెబ్బేరు నుండి వనపర్తికి వెళ్లే ప్రధాన రహదారిని 40o40 కలిపి మొత్తం 80 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రంపై స్పందించిన జిల్లా కలెక్టర్, బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, ప్లాట్లు మరియు రూ.5 లక్షల సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు, డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రధాన రహదారి విస్తరణపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వల్లప్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, హనుమంత్ రెడ్డి, రామన్ గౌడ్ (ఎన్ఆర్జి), బసవరాజు గౌడ్, అఫ్రోజ్, మధు, నరేష్, శేషపాణి, మురళీకృష్ణ తదితరులు కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## ధ్వజస్తంభం-గ్రామదేవతల ప్రతిష్ట

**టీ మీడియా, మే 11, సింగరేణి(కారేపల్లి):**

మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీకి చెందిన బిక్య తండా గ్రామంలో సోమవారం రామాలయం ధ్వజస్తంభం, గ్రామదేవతల ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు అజ్మీర బిచ్చ నాయక్, వాంకుడోత్ రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, ప్రత్యేక చండీ రుద్రహోమాలు, మహాలక్ష్మి హోమాలు, సువాసినులచే సహస్ర కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం జలాధివాస, క్షీరాధివాస, ధాన్యాధివాస, పుష్పాధివాస, శయ్యాధివాస కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణల నడుమ కొనసాగాయి. వేద పండితులు బి. వాసుదేవ శర్మ, బి. భరద్వాజ శర్మ, ఎన్. నాగేంద్ర శర్మ, రోహిత్ శర్మలతో పాటు పలువురు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిశాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేయాలి

**టీ మీడియా, మే 11, ఆత్మకూర్:**



మైనర్ బాలికకు న్యాయం చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో సోమవారం బీఆర్ఎస్ మండల నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లునాయకులు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై మైనర్ బాలికకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కుమ్మక్కై వ్యవహరిస్తున్నాయని, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. వెంటనే బండి భగీరథను అరెస్టు చేసి బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని కోరారు. అలాగే, ఈ కేసులో తక్షణ చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ తరఫున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం. రవికుమార్ యాదవ్, సీనియర్ నాయకులు ఆర్. విదేశీలింగం, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, మాజీ వార్డ్ సభ్యుడు గడ్డమీది శ్రీనివాసులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు రియాజ్ అలీ, పార్టీ నాయకులు ఆసిమ్, అజపాగ మాసన్న, రాజ్ కిరణ్, అల్లి బాలరాజు, అజహర్, బుజ్జమ్మ హోటల్ రాజు, సోంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల కరపత్రంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో :**




ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాలలో భాగంగా సోమవారం కళాశాల కరపత్రంను నియోజకవర్గ శాసన సభ్యులు తూడి మెగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో కొత్తగా ఏఈడిపి కోర్స్ లను ప్రారంభించటం ఆనంద దాయకం, ఇంటర్నషిప్ లో విద్యార్థులకు ఇచ్చే 7500/- స్థాయిఫండ్ బాగా ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అధిక సంఖ్యలో చేరి కళాశాలలో ఉండే వనరులను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. అదేవిదంగా కళాశాల సిబ్బంది విద్యార్థుల అడ్మిషన్ సంఖ్యను వచ్చే విద్యా సంవత్సరంలో మరింత పెంచుటకు సమిష్టిగా కృషి చేయాలి అని ఎమ్మెల్యే కోరినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి. ఈశ్వరయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు రామరాజు యాదవ్, దామోదర్ రెడ్డి, విష్ణుమూర్తి, శ్రీనివాసులు, యువరూప లక్ష్మి, గోవర్ధన్, విజయలక్ష్మి, మన్నేమన్నా, మణిదీప, సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేపై ప్రమాదం

- ఆరు గేదెలు మృతి

**టీ మీడియా, మే 11 ,కొణిజర్ల:**



మండల పరిధిలోని బొట్లకుంట సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవేపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టడంతో ఆరు గేదెలు అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోయాయి. ఈ ప్రమాదంలో బొట్లకుంట గ్రామానికి చెందిన రైతులు భారీగా నష్టపోయారు. ప్రతాపనేని రాధాకృష్ణకు చెందిన నాలుగు గేదెలు, కూచిపూడి తిరుపతిరావుకు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. అల్లారుముద్దుగా పెంచుకుంటూ, తమ జీవనాధారంగా ఉన్న పాడి పశువులు ఒక్కసారిగా మృత్యువాత పడటంతో బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాత్రి వేళ అతివేగంగా వెళ్లే వాహనాల వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని నష్టపోయిన రైతులు కోరుతున్నారు.



## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ నిరసన

- పత్రాల దహనం

**టీ మీడియా, మే 11, చింతూరు:**
కార్మికులను కట్టుబానిసలుగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చింతూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లేబర్ కోడ్స్‌కు సంబంధించిన పత్రాలను దహనం చేసి తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ కోడ్స్ వల్ల కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. ఎనిమిది గంటల పనివిధానం, కనీస వేతనం, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె హక్కు వంటి ప్రాథమిక కార్మిక హక్కులకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేసి, ప్రస్తుతం ఉన్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీసం సురేష్, చింతా రాంబాబు, రాజయ్య, నాగేష్, రాజేశ్వరి, సుబ్బమ్మ, చిన్నయ్య, దుర్గారావు, సునీత, కనక లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు వాసికి ఆధ్యాత్మిక లో గోల్డ్ మెడల్' ప్రదానం

**టీ మీడియా, మే 11 ,పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణానికి చెందిన పద్మజా రెడ్డి ఆధ్యాత్మిక రంగంలో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సంపూర్ణ భగవద్గీత పారాయణ' కార్యక్రమంలో ఆమె ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు పెబ్బేరు నివాసి కీ శే తలకంటి నరసింహారెడ్డి కుమార్తె అయిన పద్మజా రెడ్డి భగవద్గీతలోని మొత్తం 18 అధ్యాయాలు 700 శ్లోకాలను కంఠస్థం చేసి పారాయణ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా మైసూర్ అవధూత దత్త పీఠాధిపతి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా ఆమెకు గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు .గచ్చిబౌలిలో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మజా రెడ్డి గీతా శ్లోకాలను స్పష్టంగా దోషరహితంగా పఠించినందుకు స్వామీజీ ప్రత్యేకంగా అభినందిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు భగవద్గీత పట్ల ఆమె చూపిన శ్రద్ధ క్రమశిక్షణ , ఆధ్యాత్మిక నిబద్ధత పెబ్బేరు పట్టణానికి గర్వకారణమని స్థానికులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఈకేవైసీ పేరుతో కూలీల కుదింపుకు కుట్ర

- ఉపాధి కూలీల ఈకేవైసీ గడువు పెంచాలని డిమాండ్

**టీ మీడియా, మే 11, సింగరేణి(కారేపల్లి):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల సంఖ్యను తగ్గించే కుట్రలో భాగంగానే ఈకేవైసీ విధానాన్ని అమలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం మాణిక్యారం గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యకాస నాయకులు సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఉపాధి కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఈ నెల 11తో గడువు ముగిసిందన్నారు. ఈకేవైసీపై సరైన అవగాహన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షలకుపైగా కూలీలు నమోదు చేయించుకోలేకపోయారని తెలిపారు. దీంతో వేలాది మంది కూలీలు ఉపాధి హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈకేవైసీ గడువును పొడిగించడంతో పాటు, దాని ప్రాముఖ్యతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.307 కూలి చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతం రూ.150 కూడా అందడం లేదని ఆరోపించారు. పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు, మెడికల్ కిట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. అలాగే ఉపాధి కూలీలకు ప్రమాద భీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ నెల 15న గ్రామీణ బంద్‌లో భాగంగా ఉపాధి బంద్ నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యకాస నాయకులు కూలీలకు కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కే. ఉమావతి, వ్యకాస నాయకులు పీ. నాగేశ్వరరావు, గోపాలు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్‌లో సమ్మర్ క్యాంప్

- ప్రారంభించిన ఎంఈఓ,స్థానిక సర్పంచ్

**టీ మీడియా,మే11,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 15 రోజుల సమ్మర్ క్యాంప్‌ను మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబర్చాలని సూచించారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు ఆటలు, డాన్సులు, పాటలు , వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యుడు రావుల రాజశేఖర్, స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను మూసివేయించండి

- లేదంటే పిల్లలతో పాటు ఆత్మహత్యే
- కలెక్టర్‌కు ఓ ఇల్లాలి విజ్ఞప్తి

**టి మీడియా, మే 11,సంగారెడ్డి :**
జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట గ్రామంలో చోటు చేసుకున్న ఘటన మరోసారి బెల్ట్ షాపుల దుష్పరిణామాలను వెలుగులోకి తీసుకొచ్చింది. గ్రామానికి చెందిన రూప అనే గృహిణి తన భర్త నీరుడి పాండు రోజూ అతిగా మద్యం సేవించి తనను, పిల్లలను వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబం నాశనం అవుతోందని, గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను మూసివేయాలని కోరుతూ ప్రజావాణిలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతిపత్రం అందించారు.



**మాకు బతకడం కష్టమైంది**
రూప తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి గొడవలు సృష్టిస్తున్నాడని, చిన్న చిన్న విషయాలకే కోపంతో దాడులకు దిగుతూ భార్యాభర్తల మధ్య కలహాలు పెరుగుతున్నాయని ఆమె వాపోయింది. ఈ పరిస్థితుల వల్ల పిల్లలు కూడా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపింది. కుటుంబంలో ప్రశాంతత లేకుండా పోయిందని, మద్యం మత్తులో భర్త ప్రవర్తన మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేసింది.

**పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేదు**
ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండటంతో పోలీసులను కూడా ఆశ్రయించినట్లు రూప తెలిపింది. అయితే సమస్యను తీవ్రంగా తీసుకోకుండా "మీరు మీరే సర్దుకుపోవాలి" అంటూ ఉచిత సలహాలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించింది. కుటుంబ హింసకు గురవుతున్న మహిళకు సరైన రక్షణ కల్పించాల్సిన వ్యవస్థ స్పందించకపోవడం బాధాకరమని గ్రామస్థులు కూడా అభిప్రాయపడుతున్నారు.

**బెల్ట్ షాపులే ప్రధాన కారణం**
తన భర్త మద్యం వ్యసనానికి గ్రామంలో నడుస్తున్న బెల్ట్ షాపులే కారణమని రూప పేర్కొంది. గ్రామాల్లో ప్రతి గల్లీకి ఒక బెల్ట్ షాప్ ఉన్నట్లుగా పరిస్థితి మారిపోయిందని, ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం అందు బాటులో ఉండటంతో చాలామంది యువకులు, కుటుంబ పెద్దలు వ్యసనానికి గురవుతున్నారని ఆరోపించారు. మద్యం విక్రయాలపై కట్టడి లేకపోవడంతో పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది.

**షాపులు మూయించకపోతే ఆత్మహత్యే దారి**
బెల్ట్ షాపులను వెంటనే మూసివేసి తమ కుటుంబాన్ని కాపాడాలని రూప పిల్లలతో కలిసి ప్రజావాణిలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిని వేడుకుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తన భర్త మరింత మద్యం సేవించి హింసకు దిగే అవకాశం ఉందని, చివరకు తమకు ఆత్మహత్య తప్ప మరో మార్గం ఉండదని కన్నీటి పర్యంతమైంది. ఆమె మాటలు అక్కడున్న వారిని కలచివేశాయి.

**ఎక్సైజ్ అధికారులపై విమర్శలు**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పెరిగిపోవడానికి ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం నియంత్రణపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**సమాజం స్పందించాల్సిన అవసరం**
ఈ ఘటన కేవలం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, గ్రామీణ సమాజంలో పెరుగుతున్న మద్యం వ్యసనానికి ప్రతిబింబమని సామాజికవేత్తలు అభిప్రాయపడ్డారు. బెల్ట్ షాపుల నియంత్రణ, కుటుంబ హింసపై తక్షణ స్పందన, మహిళలకు రక్షణ కల్పించడం వంటి అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలపారు. లేకపోతే ఇలాంటి కుటుంబ విషాదాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతుల ఆందోళన

- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**టీ మీడియా, మే 11, కొణిజర్ల :**
ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామంలో ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు అక్రమ కోతలు విధిస్తున్నారని ఆరోపిస్తూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరావు నేతృత్వంలో రైతులు తమ సమస్యలను వివరించారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు 10 కిలోలకుపైగా తరుగు తీస్తున్నారని, అదనంగా ఖాళీ గన్నీ



బ్యాగులను రైతులే మిల్లర్ల వద్ద నుంచి తెచ్చుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేకపోతే ఒక్కో బ్యాగుకు రూ.80 చొప్పున కోత విధిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, కొణిజర్ల తహసీల్దార్ , జిల్లా పౌర సరఫరాల అధికారులను విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు యుద్ధప్రాతిపదికన పెద్దగోపతి గ్రామానికి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. వెంటనే 10 వేల ఖాళీ బస్తాలను పంపించి, లారీలను ఏర్పాటు చేసి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని లోడింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మాట్లాడుతూ, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించిన జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కల్లాల్లో ఇంకా ఉన్న మొక్కజొన్నలు, వడ్లను కూడా త్వరితగతిన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ జోన్ కార్యదర్శి మందనపు రామారావు మాట్లాడుతూ, రైతులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జోన్ అధ్యక్షుడు మల్లంపాటి రమేష్, జిల్లా కార్యదర్శి తూము అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాస్‌తో పాటు మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో డీఏఓ శ్రీనివాస్ రావు మృతి

**టి మీడియా, మే 11,నర్సంపేట:**
ఆర్డీఓ కార్యాలయంలో విషాదం.. గుండెపోటుతో డీఏఓ శ్రీనివాస్ రావు మృతివరంగల్ జిల్లా నర్సంపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో తీవ్ర విషాదం నెలకొంది. విధి నిర్వహణలో ఉన్న ఓ ప్రభుత్వ ఉద్యోగి గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు. మరిన్ని కనుగొనండిరాష్ట్ర అభివృద్ధిఈ-పేపర్ సబ్‌స్క్రిప్షన్స్బిజినెస్ న్యూస్నర్సంపేట ఆర్డిఓ కార్యాలయంలో డిఏఓ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రావుకు, సోమవారం పనిలో ఉండగానే ఒక్కసారిగా గుండెపోటు వచ్చింది. ఆయన అస్వస్థతకు గురవ్వడాన్ని గమనించిన తోటి సిబ్బంది వెంటనే అప్రమత్తమై





అంబులెన్స్‌కు సమాచారం అందించారు. శ్రీనివాస్ రావును ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో అంబులెన్స్ సిబ్బంది ఆయన ప్రాణాలను కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించారు. అంబులెన్స్‌లోనే ఆయనకు సిపిఆర్ నిర్వహించినప్పటికీ ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో వెంటనే ఆయనను వరంగల్‌లోని అజరా ఆసుపత్రికి తరలించారు. అయితే, శ్రీనివాస్ రావును పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. విధి నిర్వహణలో ఉంటూ ఇలా అకస్మాత్తుగా మరణించడంతో నర్సంపేట ఆర్డిఓ కార్యాలయంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తోటి ఉద్యోగులు ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ

**టి మీడియా, మే 11,సిద్దిపేట:**



జిల్లాలో అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొముురవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏసీబీ దాడిలో పంచాయతీ సెక్రటరీ లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికాడుసలేం జరిగిందంటే..? గ్రామ పరిధిలో డ్రైనేజీ పైపులైన్ తొలగించే విషయంలో ఒక వ్యక్తి నుంచి రూ. 10 వేల లంచం డిమాండ్ చేశాడు పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు వ్యూహాత్మకంగా ప్లాన్ చేశారు. కార్యదర్శి రాజు ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో కేవలం కార్యదర్శి మాత్రమే కాకుండా సర్పంచ్ భర్త గొల్లపల్లి ఆంజనేయులు పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఏసీబీ అధికారులు ఆంజనేయులును కూడా అదుపులోకి తీసుకుని ముమ్మరంగా విచారిస్తున్నారు. లంచం తీసుకున్న డబ్బును స్వాధీనం చేసుకున్న అధికారులు, కార్యాలయంలోని రికార్డులను పరిశీలిస్తున్నారు.

# ముద్దలుగా అన్నం, రుచిలేని కూరలు, నీళ్ల సాంబారు

- ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం

**టి మీడియా, మే 11,దేవరకొండ:**
ఎంతోమంది పేదవాళ్లు పలు అనారోగ్య కారణాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళుతుంటారు. అక్కడ వారికి ఉచిత భోజనాన్ని అందిస్తుంటారు. ఇది వారికి భరోసానిస్తుంది. అక్కడ ఉండే రోగులకు, బాలింతలకు పోషకాలతో నిండిన ఆహారంతో పాటు గుడ్డు, పాలు ఇస్తుంటారు. ఇలా ప్రతిరోజూ అందించటం ఆ ఆసుపత్రి యాజమాన్య బాధ్యత. కానీ ప్రస్తుతం కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన భోజనం కరవైపోతుంది. రోగులకు ఇష్టమొచ్చినట్లు ఆహారాన్ని పెడుతున్నారు. మెనూను పాటించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇదంతా దేవరకొండలోని ఏరియా ఆసుపత్రిలో కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది.



**రుచిలేని వంటకాలు, ముద్దలుగా అన్నం**
ఆ ఆసుపత్రిలో ఏ అధికారి పర్యవేక్షణ లేకపోవటంతో అక్కడి గుత్తేదారులు ఆడిందే ఆట అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు రోగులకు, బాలింతలకు అందించే ఆహారం ముద్దలుగా అన్నం, రుచిలేని కూరలు, నీళ్ల సాంబారు, పల్చని పాలు, కరవైన గుడ్లు. ఇది అక్కడి మెనూ తీరు. నిజానికి ఏ ఆసుపత్రిలోనైనా ముందుగా సంబంధిత వైద్యుడు రుచి చూశాకే ఆ భోజనాన్ని రోగులకు అందిస్తారు. కానీ దీంట్లో అందుకు భిన్నంగా జరుగుతుంది. దీనివల్ల ఎప్పుడు ఏం అవుతుందోనని రోగులు కంగారుపడిపోతున్నారు.

**అసలు మెనూ ఇది**
దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో ప్రతిరోజూ చికిత్స కోసం 70 నుంచి 100 వరకు ఇన్‌పేషంట్లు అడ్మిట్? అవుతారు.
ఆదివారం-కిచిడి ,సోమవారం-3 ఇడ్లీలు, సాంబార్?మంగళవారం-200 గ్రాముల ఉప్మాబుధవారం-200 గ్రాముల అటుకులుగురువారం-200 గ్రాముల సేమ్యాశుక్రవారం 3 ఇడ్లీలు, సాంబార్శనివారం 200 గ్రాముల ఉప్మాఇక మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనం విషయానికొస్తే ప్రతిరోజూ 600 గ్రాముల అన్నం, కూరగాయల కూడిన కర్రి, పప్పుచారు, ఒక గుడ్డు, ఒక అరటిపండు, రాత్రివేళలో అయితే 600 గ్రాముల అన్నం, ఒక కూరగాయతో కూడిన కర్రీ, సాంబార్? అందించాలి.

**కానీ అమలయ్యే విధానం ఇది**
ఎప్పటికప్పుడు మెనూ ప్రకారం పెట్టాల్సిన ఆహార పదార్థాలను వారికి ఇష్టం వచ్చిన రీతిలో పెడుతున్నారని రోగులు వాపోతున్నారు. ఉదయం పెట్టే అల్పాహారంలో ఎక్కువగా కిచిడికి మాత్రమే ప్రాధాన్యమిస్తూ మిగతా వాటిని పెట్టడం మానేస్తున్నారు. అలాగే ఎప్పటి అన్నం అప్పుడు వేడివేడిగా పెట్టాలి. గుత్తేదారులు ఒక్కొసారి రాత్రి మిగిలిన అన్నాన్ని ఉదయం కిచిడి చేసి పెడుతున్నారని, మధ్యాహ్నం మిగిలిన అన్నాన్ని రాత్రికి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీని గురించి ప్రశ్నిస్తే పెట్టిందే తినాలంటూ నిర్వాహకులు అంటున్నారని రోగులు అంటున్నారు.

**బాలింతల విషయంలో దురుసుగా**
ఏ ప్రభుత్వం ఆసుపత్రిలోనైనా నెలకు వందల్లో కాన్పులు జరుగుతుంటాయి. అలా వచ్చిన బాలింతలకు పెట్టే భోజనం విషయంలో మార్పులు ఉంటాయి. కానీ వాటిని పట్టించుకోట్లేదని బాలింత అయిన శ్రీలత అంటున్నారు. "బాలింతలు రాత్రివేళలో అన్నం తినకూడదనే నిబంధన ఉంది. ఉదయం పెట్టే టిఫిన్?నే రాత్రికి ఇవ్వాలి. కానీ అలాంటివి ఏమి పాటించట్లేదు. దీనిపై అడిగితే దురుసుగా వ్యవహరిస్తున్నారు" అని బాధను వ్యక్తం చేశారు.

## ఇక వారానికి 48 గంటలే పని

(మొదటిపేజీ తరువాయి...)

విడిగా ప్రకటిస్తుందని స్పష్టంచేసింది. కనీస జీవన ప్రమాణం, దుస్తులు, గృహవసతి వంటి వాటితో పాటు సముచితంగా భావించే ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎప్పటికప్పుడు కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం కొత్త వేతన నిబంధనలు చెబుతున్నాయి.

**ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం**
కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లలో 'వేతనాల కోడ్ 2019' అనేది అత్యంత ముఖ్యమైన మొదటి కోడ్. ఈ వేతనాల కోడ్‌లోని సెక్షన్ 9 అనేది కేంద్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో 'ఫ్లోర్ వేజ్' (కనీస ప్రాథమిక వేతనం)ను నిర్ణయించే చట్టపరమైన అధికారాన్ని ఇస్తుంది. దీని ప్రకారం, దేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలకు వేర్వేరు కనీస వేతనాలను కేంద్ర సర్కారు నిర్ణయించొచ్చు. కనీస ప్రాథమిక వేతనం (ఫ్లోర్ వేజ్) నిర్దిష్ట తుది మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఖరారు చేయలేదు. ఒక సెంట్రల్ అడ్వైజరీ బోర్డు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే దీనిపై తుది నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలుస్తోంది. కేంద్రం ఒకసారి ఫ్లోర్ వేజ్‌ను ప్రకటిస్తే, దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర కార్మికులకు అంతకంటే తక్కువ కనీస వేతనాన్ని నిర్ణయించడానికి వీలు ఉండదు. రాష్ట్రాలు తమ పరిధిలో కనీస వేతన చట్టాలను చేసేటప్పుడు కేంద్ర ఫ్లోర్ వేజ్‌ను ఒక ప్రాథమిక బెంచ్‌మార్క్‌గా కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

**కార్మిక సంఘాల వాదన ఇదీ**
2700 క్యాలరీల ఆహారం, దుస్తులు, ఇల్లు, పిల్లల చదువుల ప్రాతిపదికన కార్మికుల కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో ప్రతిపాదించారు. అయితే ఈ లెక్కింపు సూత్రాన్ని, గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నియమాల నుంచి తొలగించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కనీస వేతనానికి కచ్చితమైన ఫార్ములా అనేది లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వాలు కార్మికుల వాస్తవ ఖర్చులను పట్టించుకోకుండా, ఏకపక్షంగా తక్కువ వేతనాన్ని నిర్ణయించే ముప్పు ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఒకే రకమైన శ్రమకు ఒకే విధమైన కనీస వేతనం ఉండాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భౌగోళిక ప్రాంతాల ఆధారంగా వేర్వేరు ఫ్లోర్ వేజ్‌లను నిర్ణయిస్తే, అది వెనుకబడిన రాష్ట్రాల కార్మికులను మరింత పేదరికంలోకి నెట్టడమే అవుతుందని వాదిస్తున్నాయి.

## విశాఖ నగరం మీద కాలుష్య మేఘం

(మొదటిపేజీ తరువాయి...)

వ్యక్తం చేస్తున్నారు. గంగవరం గ్రామస్థుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది; తాము పుట్టి పెరిగిన ఊరిలో ఉండలేకపోతున్నామని, ప్రభుత్వం తమకు వేరే చోట పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విశాఖలో వాయు కాలుష్యం ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీ స్థాయికి చేరుకోవడంపై పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనిని అరికట్టడానికి పోర్టులు , భారీ పరిశ్రమల చుట్టూ కనీసం 100 అడుగుల మేర దట్టమైన చెట్లను పెంచి గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయడం అత్యవసరమని వారు సూచిస్తున్నారు: పెళ్లై రెండు నెలలు తిరగకముందే.. వరకట్న వేధింపులకు నవ వధువు బ శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్ట్ త్వరగా అందుబాటులోకి వస్తే, విశాఖకు వచ్చే కార్గోలో మెజారిటీ అక్కడికి తరలిపోయే అవకాశం ఉంది, తద్వారా విశాఖపై ఒత్తిడి తగ్గి కాలుష్యం తగ్గుతుందని భావిస్తున్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ప్రకారం కార్గో హ్యాండిలింగ్ జరిగేలా కాలుష్య నియంత్రణ మండలి కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విశాఖను "సిటీ ఆఫ్ డెస్టినీ" అని పిలుచుకుంటాం, కానీ ఇక్కడి ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించడంలో విఫలమైతే ఆ పేరు అర్థరహితంగా మారుతుంది. ప్రభుత్వం , పోర్ట్ యాజమాన్యాలు తక్షణమే స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.